# - చుట్టాలొస్తున్నారు జాగ్రత్త! -

రచయిత్రి: శాంతకుమారి.

(గతసంచిక తరువాయి)

వెంకట్రావు కామాక్షివైపు జాలిగాచూసి వీళ్ళందరిని వెంటబెట్టకుని బయల్దేరాడు సినిమాకి. సినిమాలో ఆ పిల్లలు చాక్లెట్లు అవనీ ఇవనీ అన్నీ వీడిచేత కొనిపించారు. అన్నీ చచ్చినట్టుకొన్నాడు, వాళ్ళమ్మ, నాన్న ఇద్దరూ అలా చూస్తూ ఉరుకున్నారు గాని వద్దన లేదు. దీనికి ఏదో పథకం ఆలోచించాలి, లేకపోతే ఈచుట్టాలకు అడ్డూ ఆపూ లేదు, అలాగ దిగిపోతూ ఉంటారు, అని సినిమా చూడకుండా ఆలోచిస్తూ కూర్చున్నాడు, వచ్చిన చుట్టాలు అయ్యో పాపం అనైన అనుకుండా చక్కగా సినిమా చూసేరు, ఇంటికి వచ్చి మస్తుగా తిని హాయిగా గుర్రుపెట్టి పడుకొన్నారు. వీళ్ళెంత హాయిగా పడుకొన్నారు, నాకు మాత్రం వీళ్ళలా సుఖంగా నిద్ర ఎప్పుడు పడుతుందో అని పక్కకు తిరిగి పడుకున్నాడు.

*                *                *

కామాక్షి, వీళ్ళు వెళ్ళేరా? ఇప్పటికైన హాయిగా ఉండొచ్చు అని తృప్తిగా భావించేసి ఇద్దరూ పడుకొన్నారు.

సూర్యోదయం అవుతోంది, సూర్యుని కిరణాలు కిటికీల్నుండి పడుతున్నాయి, త్రుళ్ళిపడి లేచిన కామాక్షికి తలుపుచప్పుడు వినిపించిందే లేచి వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగ్గా ఒకావిడ నల్లగా దుక్కలాగ ఉంది, పరాకుగా చూస్తే చిన్న ఏనుగు పిల్లలా ఉంటుంది, మీ ఆయన ఉన్నాడే, అంటూ లోపలికి చొరబడింది. ఆవిడతో నలుగురు పిల్లలు, చంకన ఒక పిల్ల, చేతిని ఒక పిల్ల, బోలెడు సామానుతో వచ్చింది. రండి రండి అంటూ ఆహ్వానించింది, వీళ్ళందరికి కాఫీ ఇచ్చింది, ఇంతలో వెంకట్రావు లేచాడు ఇంటినిండా మనుషులుండడం చూసి ఇవతలకి వచ్చేసాడు, ఏం! ఓయ్! నన్ను పోల్చలేదు, అవునులే ఈమధ్య చాలా రోజులై కనపడలేదు కదూ! నేను మీ అత్త కూతురుని, అని తనని తనే పరిచయం చేసుకొంది ఆ నల్లావిడ. నేను ఒక పది రోజులు ఉందామని వచ్చేను, నువ్వు చాలా మంచివాడివని చాలా మంది చెప్పేరు, నీకు ఆఫీసుకి లైమవుతోంది కాబోలు, వెళ్ళిరా! నాయనా! అని తన మాటల ధోరణి ముగించింది.

హమ్మయ్య! కామాక్షి తలుపేసుకో వెళ్ళొస్తాను, ఉస్సురంటూ వీధిలోకి నడిచాడు వెంకట్రావు, ఈ రోజైనా ఆలోచించాలి దీనికి ఉపాయం అనుకున్నాడు మనసులో.

*                *                *

టెలిగ్రాం అన్న కేకతో అంతవరకూ పనులతో సతమత మవుతున్న కామాక్షి పరుగున వీధిలోకి వచ్చింది, వణుకుతున్న చేతులతో సంతకంపెట్టి తీసుకొంది, మదర్ డైడ్ అని ఉంది, అయ్యో! అంటూ కుప్పలా పడిపోయింది. అయ్యయ్యో ఏమయింది అంటూ ఆ నల్లావిడ పరిగెత్తుకు వచ్చి మొహంమీద నీళ్ళు జల్లింది, కొంతసేపయాక మా అమ్మ చనిపోయిందని టెలిగ్రాం వచ్చింది అని ఏడుస్తూ చెప్పింది. అలాగ పాపం అని

TEX TOM
Trade Mark
BANIANS

ఏం...
కుటుంబానికి కావలసినవాటిని ఎన్నుకోండి!!
- టెక్స్ టామ్ -
* బనియన్లు. * డ్రాయర్లు.
* చెడ్డీలు. * కట్ బాడీలు.
తయారించువారు :—
టామ్‌టెక్స్ నిట్టర్స్, తిరుపూరు-638602

ఊరుకుంది. వెంకట్రావు వస్తూనే ఎందుకు కామాక్షి అలా ఉన్నావు. ఒంట్లో బాగా లేదా? ఆ కాగితం ఏమిటి అని చేతిలో కాగితం చూసాడు. మీ అమ్మ పోయింది, పద బట్టలు సర్దుకో. వెళ్దాం అన్నాడు, కామాక్షి వెళ్ళి బట్టలు సర్దసాగింది.

అమ్మాయ్ నే వెళ్ళొస్తా అంటూ పిల్లా, పాపలతో కదిలింది ఆ నల్లావిడ, బాబూ రిక్షా తెచ్చిపెట్టు వెళ్ళిపోతాను, మీరు కష్టంలో ఉన్నారు అంటూ మొసలి కన్నీరు కార్చింది.

వెంకట్రావు రిక్షాని పిలిచి ఆవిడని సాగనంపి మేము తరవాత బండిలో రావచ్చు అంటూ ఇంట్లోకి వచ్చాడు. పెట్టె పట్టుకొని నిలబడ్డ కామాక్షిని చూసి కడుపు చెక్కలయ్యేలా నవ్వుతూ ఇంకా ఎందుకు ఊరికి వెళ్ళడం అన్నాడు.

అదేమిటండీ మా అమ్మ పోయిందని టెలిగ్రాం వస్తే ఇంకా ఎందుకు అంటారేమిటి. మీకు హాస్యంగా ఉందా?

ఇదంతా నేను ఆడిన నాటకం కామాక్షి. మీ అమ్మపోలేదు. క్షేమంగానే ఉంది. అలాగంటే కాని ఆ ఆవిడ కదలదని ఇంత నాటకం ఆడవలసి వచ్చింది. ఇంకేంటి ఆ తాళం ఇలాపట్టుకురా! అన్నాడు.

తెల్లబోయి చూస్తున్న కామాక్షి తిప్పరిల్లి నవ్వుతూ ఇదిగో తాళం అంది. వీధి తలుపుకి తాళం వేసి పెరటి వేపు తలుపు తెరిచేడు. చూసావా ఇకమీదట మన ఇంటికి వచ్చిన వాళ్ళు ఈ తాళం చూసి వీళ్ళు లేరు అనుకొని వెళ్ళిపోతారు. ఇకమీదట చుట్టాల పీడ విరగడవుతుంది అన్నాడు.

భలేవారండీ! బుద్ధిగల వారు ఎంత చక్కగా ఉపాయాన్ని ఆలోచించారు. ఏమైనా మీ బుర్ర ఇలాంటివాటికి చాలా ఉపయోగిస్తుంది పదండి భోజనానికి అని నవ్వుతూ, వంటింటిలోకి నడిచింది కామాక్షి. ఆ రోజు నవ్వుతూ, తృప్తిగా భోంచేసి, హాయిగా పడుకున్నారు.

